# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 21 డిసెంబరు, 2024 | పేజీలు : 07


# రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సాయన్న



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న అన్నారు. శుక్రవారం జఫర్‌గడ్ మండల కేంద్రంలో సిపిఐ పార్టీ కౌన్సిల్ సమావేశం యాకూబ్ పాషా అధ్యక్షతన నిర్వహించగా ఆయన హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి షరతులు లేకుండా ఇచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల రుణమాఫీని వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులకు యాసంగి రుణాలను వెంటనే ఇవ్వాలని, అదేవిధంగా ఎకరాకు రూ.7వేలు చెల్లించాలని కోరారు. ఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. సిపిఐ పార్టీ ఏర్పడి 99 సంవత్సరాలు దాటి 100సంవత్సరంలోకి అడుగు పెడుతుందని శతజయంతి ఉత్సవాలలో భాగంగా ప్రతి గ్రామంలో సిపిఐ గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. నాయకులు ఎండి జాఫర్, బుచ్చయ్య, చంద్రమౌళి, దూడయ్య, సమ్మయ్య పాల్గొన్నారు.

# ఎస్‌విఎస్‌లో ‘టెక్వెస్ట్ 24’ వేడుకలు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** ఎస్‌వీఎస్ గ్రూప్ ఆఫ్ ఇనిస్ట్యూషన్స్‌లో టెక్వెస్ట్ 24 వేడుకలు రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు ఎస్‌వీఎస్ చైర్మన్ డాక్టర్ ఎర్రబెల్లి తిరుమల్‌రావు తెలిపారు. శుక్రవారం జరిగిన కార్యక్రమానికి వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన విద్యార్థులు ఏర్పాటుచేసిన ఎగ్జిబిట్స్, పోస్టర్లు, ఎన్నోవేషన్, ఐడియేషన్‌లను వీక్షించి విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ.. విద్యార్థులు ఇన్నోవేషన్లు, క్రియేటివిటీని అభినందించారు. ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు నేర్చుకోవాల్ని అంశాలను వివరించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నందుకు కళాశాల ఛైర్మన్ డాక్టర్ ఎర్రబెల్లి తిరుమల్‌రావు, అధ్యాపకుల ను అభినందించారు. రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో తెలంగాణ వారి ఆధ్వర్యంలో అవేర్‌నెస్ ఆఫ్ డ్రగ్స్, సైబర్ క్రైమ్స్ అనే సెమినార్ నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ డాక్టర్ తిరుమల్‌రావు మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీసి పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించి ఉద్యోగవకాశాలను కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐడియేషన్ ప్రాజెక్ట్ ఎక్స్‌పో, హాక్‌థాన్ పోస్టర్, పేపర్ ప్రిపరేషన్‌లపై పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన కళా, సాంస్కృతిక అంశాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో సిపితోపాటు ట్రైనీ ఐపిఎస్ మన్నన్ బెట్, ఎసిపి దేవేందర్‌రెడ్డి, డిఎస్‌పి సైదులు టిజి ఎన్‌ఎబి, సిఐ వికుమార్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### వచ్చే మార్చినాటికీ చిన్న కాళేశ్వరం

# నిర్మాణం పనులు పూర్తి

### అధికారులను ఆదేశించిన కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ హెడ్ రెగ్యులేటర్ నిర్మాణ పనులను మార్చి వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని బీరసాగర్ వద్ద చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల నిర్మాణం పనుల్లో భాగంగా గోదావరి నుండి 250 మీటర్ల వరకు నీటిని తరలించడానికి చేపట్టి పంప్ హౌస్ హెడ్ రెగ్యులేటర్ నిర్మాణ పనులకు శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే ఏడాది మార్చిలో డ్రైరన్ నిర్వహించాల్సి ఉంటుందని నిర్మాణం పనులలో వేగం పెంచాలని మెగా ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులు నిర్దేశించిన సమయానికల్లా పూర్తి చేయడం ద్వారా సాగు నీరందించడానికి అవకాశం కలుగుతుందని తద్వారా రైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే పంప్ హౌస్‌లో విద్యుత్ సంబంధిత పనులను రానున్న మార్చి మాసం నాటికి పూర్తి చేసి డ్రై రన్ నిర్వహణకు సిద్ధం చేయాలని ఆదేశించారు. మోటర్లు, పంప్ హౌస్ మరమ్మత్తు పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పనుల్లో నాణ్యత పాటించాలని స్పష్టం చేశారు. జాప్యానికి తావులేకుండా నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని, పనుల పురోగతిపై ఎప్పటి కపుడు నివేదికలు అందచేయాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయంక్ సింగ్, ఇరిగేషన్ ఇఇయాదగిరి, తహసీల్దార్ కృష్ణ, డిఇలు సూర్యప్రకాశ్,ఉపేందర్, మెగా సంస్థ డిజిఎం వైవీ రావు, తదితరులు పాల్గొన్నారు.

### గిరిజన దర్బార్‌లో దరఖాస్తులు

# సత్వరమే పరిష్కరించాలి

### ఐడిడిఎ ఏటూరునాగారం పిఒ చిత్రమిశ్ర

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** గిరిజన దర్బార్‌లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమేపరిష్కరించాలని ఏటూరునాగారం ఐటిడిఏ ప్రాజక్ట్ ఆఫీసర్ చిత్రమిశ్ర సంబంధిత మండలాల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కొత్తగూడ రైతువేదిక కార్యాలయంలో నిర్వహించిన గిరిజనదర్బార్‌లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ గిరిజన దర్బార్‌లో కొత్తగూడ, గంగారం, గూడూరు, గార్ల, బయ్యారం మండలాల నుండి 48దరఖాస్తులు పిఓకు స్వయంగా గిరిజనులు సమర్పించారు. కొత్తగూడ మండలం దుర్గం గ్రామంలో సిసి రోడ్లు మంజూరుచేయాలని, గుండ్రపల్లిగూడెం ప్రాథమిక పాఠశాల రీఓపెన్ చేయడానికిఅనుమతి ఇవ్వాలని దరఖాస్తు చేశారు.అలాగే గిరిజన వికాసం నుండి బోర్లు మంజూరు చేయాలని వజ్జ సారంగపాణి దరఖాస్తు చేశారు. ముస్మి గ్రామంలో అకాల వర్షాలకు కూలిన ఇండ్లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని దరఖాస్తు చేశారు. మైలారం గ్రామంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో కరాటే శిక్షణ ఇచ్చేందుకు అవకాశం కల్పించాలని బానోత్ యాకస్వామి దరఖాస్తు సమర్పించాడు. పలు సమస్యలు పరిష్కారం కోరుతూ 48దరఖాస్తులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ, గంగారం, గూడూరు, గార్ల, బయ్యారం మండలాల ఎంఆర్‌ఓలు, ఎంపిడిఓలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.




# పేదల బియ్యం పక్క దారి

### సరిహద్దులు దాటుతున్న పిడిఎస్ రైస్
### డీలర్లతో కుమ్మకైన వ్యాపారులు
### సొమ్ము చేసుకుంటున్న అక్రమ వ్యాపారులు
### భూపాలపల్లి లో రేషన్ బియ్యం పట్టివేత

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** పేదోళ్ల ఆకలి తీర్చడం కోసం మానవీయ కోణంలో ప్రభుత్వాలు రేషన్ షాపుల ద్వారా పేదలకు అందజేసి ఆకలి తీర్చే ఆలోచనతో చేసిన ఈ పథకం రాను రాను నీరుగారిపోతుంది. ప్రభుత్వం ఏదైతే లక్ష్యం కోసం చేసిన ఈ లక్ష్యం నెరవేరడం లేదు. అక్రమ వ్యాపారులకు పిడిఎస్ రైస్ వ్యాపారం కామదేనువుగా మారింది. పేదోళ్లకు చెందవలసిన ఈ బియ్యం పక్కదారి పడుతున్నాయి. డీలర్లతో వ్యాపారులు కుమ్మక్కై కిలో బియ్యం ఐదు నుండి ఆరు రూపాయల చొప్పున వ్యాపారులకు అమ్మి డీలర్లు సొమ్ము చేసుకుంటున్నారు. పేదలకు అందవలసిన పిడిఎస్ రైస్ అంతర్ రాష్ట్రాలకు ముఠాగా తయారై సరఫరా చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న 11 మండలాలలో డీలర్ల వద్ద నుండి సేకరించిన బియ్యాన్ని టాటా ఏసీ, డిసిఎంల ద్వారా ఇచ్చే పిడిఎస్ బియ్యం మన పక్కనే ఉన్న మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్నారు. ఈ వ్యవహారంలో అక్రమ వ్యాపారులు, డీలర్లది కీలక పాత్ర సంబంధిత అధికారులు మాత్రం మాకేం తెలియదు అన్నట్టు వ్యవహరిస్తున్నారు. అధికారులు మాత్రం ఎప్పుడో ఒకసారి నామమాత్రంగా పిడిఎస్ బియ్యం పట్టుకొని కేసులు పెడుతున్నారు అయినా కొత్త అవతారాలు ఎత్తుతూ అధికారులను సైతం విస్మయానికి గురిచేస్తూ పిడిఎస్ రైస్ వ్యాపారం చోరుగా సాగుతుంది.

### అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తున్న రేషన్ బియ్యం
### సిఐ నరేష్ కుమార్



అక్రమంగా మహారాష్ట్ర తరలిస్తున్న 25 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ నరేష్ కుమార్ తెలిపారు. గురువారం అర్ధరాత్రి భూపాలపల్లి గణేష్ చౌక్ నుండి టాటా మినీ వ్యాన్ వాహనంలో సుమారు 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా సమాచారం అందుకున్న ఎస్ఐ శ్రీలత రేషన్ బియ్యాన్ని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారని తెలిపారు. రేషన్ బియ్యం తరలిస్తున్న పెద్దాపూర్ కు చెందిన మూల రమేష్, పల్లె గణేష్, భూపాలపల్లి రాజు ను విచారించగా పిడిఎస్ రైస్ ను మహారాష్ట్రకు తరలిస్తున్న క్రమంలో పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని సిఐ తెలిపారు.

# అంబేద్కర్‌ను అవమానిస్తే అగ్గిని ముట్టుకున్నట్టే

డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు
చెంచు రాజేందర్, జిల్లా అధ్యక్షుడు
మాదాసి సురేష్



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** పార్లమెంటు సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పై రాజ ద్రోహం కేసుతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు ను నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్)రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆత్మకూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సిఐ) సంతోష్ కుమార్ కు డిబిఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. అంతకుముందు గూడెప్పాడు గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మనువాధి అమిత్ షా కు, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ ను అవమానిస్తే అగ్గితో పెట్టుకున్నట్లేనని, ఆయనను అవమానిస్తే సహించేది లేదని ఉద్ఘాటించారు. వెంటనే అమిత్ షా దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయనను కేంద్ర మంత్రివర్గం నుండి తొలగించాలని లేనిపక్షంలో డిబిఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిబీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, నాయకులు బాగాజి రజనీకాంత్ మాదాసి సుధాకర్ మేకల బిక్షపతి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వైజ్ఞానిక మహాసభజను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/జనగామ:** ఈ నెల 28 నుండి 30 వరకు నల్లగొండ జిల్లాలో జరిగే టిఎస్ యూటిఎఫ్ రాష్ట్ర ఆరవ విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి రంజిత్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ ముందు రాష్ట్ర మహాసభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి రంజిత్‌కుమార్ మాట్లాడుతూ టిఎస్ యూటిఎఫ్ రాష్ట్ర మహాసభలు ఈ నెల 28 నుండి 30 వరకు నల్లగొండ జిల్లాలో జరగనున్నాయన్నారు. ఈ మహాసభల్లో విద్యారంగా మేధావులు ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యారంగంపై లోతైన చర్చ జరగనుందన్నారు. విద్యారంగం, ఉపాధ్యాయ అభ్యున్నతి కొరకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.మహాసభలకు శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుకేందర్‌రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎంఎల్‌సి అలుగుబెల్లి నర్సిరెడ్డి పాల్గొంటారన్నారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్ర శేఖర్‌రావు, వెంకటేష్, ఆకుల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు కృష్ణ, కృష్ణమూర్తి, సుధాకర్, గోవర్ధన్‌రెడ్డి, కనకయ్య, ఆగయ్య, శ్రీనివాస్, లక్ష్మ న్‌గౌడ్, నాగరాజు, మహేష్, జంపయ్య, నర్సింహులు, భాస్కర్ పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ సిఐ కౌన్సిలింగ్

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** వరంగల్ కమిషనరేట్ పరిధిలోని హనుమకొండ ట్రాఫిక్ సిఐ సీతారెడ్డి ఆటో డ్రైవర్లను పిలిచి శుక్రవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. కేయూ ఎక్స్ రోడ్, పెగడపల్లి ఎక్స్ రోడ్ డబ్బాలు వెళ్లేదారిలో ఆటోలు రోడ్డు పైన ఆపడం వల్ల వచ్చే పోయే ప్రయాణికులకు ఇబ్బందులు కలగడంతో పాటు విపరీతమైన ట్రాఫిక్ జామ్ ఏర్పడడం జరుగుతుండడంతో తక్షణమే దీనిపైన స్పందించిన హనుమకొండ ట్రాఫిక్ సిఐ సీతారెడ్డి ఆధ్వర్యంలో ఎక్కడైతే రద్దీ ఉంటుందో అక్కడ జంక్షన్ల వద్ద సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా వెహికల్స్‌ను, రోడ్డు పైన ఉండే బండ్లను తీపించి రోడ్డుకు మధ్యలో డివైడర్ను ఏర్పాటు చేసి వచ్చిపోయే ప్రయాణికులకు సులభంగా వెళ్లేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రమాదాలు జరగకుండా అక్కడ కానిస్టేబుల్ సిబ్బందిని పరిరక్షించడానికి సిగ్నల్ వ్యవస్థను పునరుతించారు. ఆటో డ్రైవర్‌లను పిలిపిం చి వారికి కేటాయించిన ఆటో స్టాండ్ లో మాత్రమే నిలుపుకోవాలని రోడ్డు వైపున ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా ఆటో డ్రైవర్లను పిలిపించి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు కూడా అంగీకరించడం జరిగిందని ట్రాఫిక్ సిఐ సీతారెడ్డి, ఎస్సై కొమురయ్య, హెడ్ కానిస్టేబుల్ అశోక్ కుమార్ తెలిపారు.

## కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన కార్పొరేటర్



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** హసన్ పర్తి మండలం హనుమకొండ జిల్లా పెగడపల్లి గ్రామంలో ఉచిత టైలర్ శిక్షణ కేంద్రాన్ని రెండల డివిజన్ కార్పొరేటర్ రవి నాయక్ ప్రారంభించారు. ఈ శిక్షణ సంస్థ సిరి స్వచ్ఛంద సంస్థ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని, శిక్షణకాలం మూడు నెలలు ఉంటుందని, 30 మంది మహిళలకు ఉచితంగా శిక్షణ మూడు నెలల పాటు ఉంటుందని సంస్థ డైరెక్టర్ డాక్టర్ పరికి సుధాకర్ తెలిపారు. కార్పొరేటర్ రవి మాట్లాడుతూ గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ శిక్షణ కార్యక్రమాన్ని మహిళలు అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా మహిళలకు ఉచిత శిక్షణ ఇస్తూ శిక్షణ అనంతరం సర్టిఫికెట్స్ కూడా ఇవ్వడంజరుగుతుందని సూచించారు. అలాగే సైకాలజిస్ట్ రామోజీరావు మాట్లాడుతూ మహిళలు అందరూ చైతన్య వంతంగా ఉండి ఆర్థికంగా ఎదగాలని పలు సూచనలు ఇవ్వడం జరిగింది. మానసిక రుగ్మతకు గురి కాకుండా మైండ్ బ్రెయిన్ గురించి కూడా మానసిక స్థైర్యాన్ని పెంపొందింప చేసే విషయాల ద్వారా మహిళలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమాలో గ్రామ పెద్దలు రవీందర్ మాట్లాడుతూ మహిళలందరికీ ఇది సదా అవకాశమని భావించాలని అన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులరైజ్ చేయాలని రిటైర్డ్ డిఈఓ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ఏలే చంద్రమోహన్ డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ డిమాండ్ నెరవేర్చాలని చేపట్టిన దీక్షలు శుక్రవారం 11వ రోజుకు చేరాయి. శుక్రవారం ఏలే చంద్రమోహన్ సందర్శించి సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు గత 18 ఏండ్లుగా చాలి చాలని వేతనాలో జీవిస్తున్నరన్నారు. వారు ఉపాధ్యాయులతో సమానంగా పనిచేసినా వేతనాలు మాత్రం ఇవ్వడం లేదన్నారు. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు వేతనాలు పెంచాలని, ఇఎస్ఐ, పిఎఫ్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం సమగ్ర శిక్ష ఉద్యోగులు అర్ధనగ్నంగా నిరసన తెలపడంతో పాటు బతుకమ్మ ఆటలాడి నిరసన తెలిపారు. రాష్ట్ర బిసి ఉద్యోగుల పెన్షనర్ల సంఘం ప్రెసిడెంట్ డాక్టర్ చందామల్లయ్య సంఘీభావం తెలిపి




మాట్లాడారు. గతేడాది పిసిసి అధ్యక్షుడి హోదాలో రేవంత్‌రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని హామి ఇచ్చి ఎందుకు రెగ్యులరైజ్ చేయడం లేదని ప్రశ్నించారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె న్యాయమైందని, వారి డిమాండ్లు తప్పక పరిష్కరించాలన్నారు. వెట్టి చాకిరి నుండి సమగ్ర శిక్ష ఉద్యోగులను రక్షించాలని, కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జేఏసి అధ్యక్షులుత ఆడోరు రమేష్, కార్యదర్శులు బైరగోని దయాకర్‌గౌడ్, కోశాధికారి గోలి రవీందర్‌రెడ్డి, అధ్యక్షురాలు శ్రీలత, శ్రీనివాస్, రాణి, రమ్య, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతాం

బిజెపి పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు
చందుపట్ల సునీల్ రెడ్డి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** అమాయక రైతులను అన్యాయం చేస్తూ పదవులు అనుభవిస్తున్నారని విమర్శించారు పెద్దపెల్లి బిజేపీ పార్టీ అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి.శుక్రవారం పలిమెల మండలంలో రైతులతో కలిసి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.గత 50 సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గిరిజన రైతుల పొట్టగొట్టే విధంగా వారికి తెలియకుండా దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ పేరున రైతుల భూములు రిజిస్ట్రేషన్ చేయడంపై తప్పుబట్టారు.రైతులకు సంబందించిన భూముల పట్టాలు లేక రైతు బందు రాక సంవత్సరానికి మూడుకోట్ల రూపాయలు నష్టపోతున్నారని అన్నారు.వ్యవసాయంపై ఆధారపడి బ్రతుకుతున్న రైతులకు పట్టాలు ఇప్పించాల్సిన నాయకులు వారి అనుచరుల పేరున రిజిస్ట్రేషన్ చేసుకోవడం సరికాదని అన్నారు. తమపేరున కాకుండా ఇతరర ప్రాంతం వారిపేరున రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిసిన రైతులు రాష్ట్ర మంత్రి శ్రీధర బాబు దృష్టికి తీసుకెళ్లారని జాయింట్ కలెక్టర్ ను నియమించి న్యాయం చేస్తామని మాట ఇచ్చినమంత్రి శ్రీధర్ బాబు అదికారంలో ఉన్నంత వరకు సమస్యకు పరిశ్కారంచూపలేదని అన్నారు. తరావ్రత బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక పది సంవత్సరాల కాలంలో పుట్ట మధు ఎంఎల్ఏ గా,జడ్పి చైర్మెన్ గా ఉండి రైతులకు ఏలాంటి న్యాయం చేయలేదని విమర్శించారు. మహాదేవపూర్,మహా ముత్తారం బిజేపీ మండల అధ్యక్షులు ఆకుల శ్రీధర్,మేడిపల్లి పూర్ణచందర్,కాటారం మాజీ మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి,యువ నాయకులు చాట్ల అంజిబాబు,రాంషెట్టి మనోజ్,బండ శ్రీకాంత్,పాణ్యం బాలరాజు,వంశి,నరేష్,కార్యకర్తలు ,రైతులు పాల్గొన్నారు.

## కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా బే షరతుగా క్షమాపణ చెప్పాలి



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే భారత ప్రజలకు క్షమాపణలు చెప్పాలని గ్రేటర్ వరంగల్ ఎస్సీ వర్గీకరణ వ్యతి రేక పోరాట సమితి కన్వీనర్ పనికెల శ్రీనివాస్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహా పరిరక్షణ సమితి నాయకులు దండు మోహన్, ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ కేయూ ఇంచార్జి పండు డిమాండ్ చేశారు. భారత పార్లమెంట్ సాక్షిగా విశ్వ విజ్ఞాని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పై అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ శుక్రవారం హన్మకొండ అంబేడ్కర్ సెంటర్ లో గ్రేటర్ వరంగల్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, డాక్టర్ .బీఆర్ అంబేడ్కర్ విగ్రహా పరిరక్షణ సమితి, అల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వార చట్ట సభల్లోకి వచ్చిన అమిత్ షా బాధ్యత గల కేంద్ర హోంమంత్రిగా ఉండి మతోన్మాదిగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. నాయకులు పానుగంటి లక్ష్మీ నారాయణ, సాదు కుమారస్వామి, సురాశి విక్రమ్, కాళేశ్వరపు రాము, కడారి కు మార్, గూడెపు ఐలయ్య, సంపతి రఘు, కునమళ్ల అనిత, దాసరి రాజేశ్వరి, ఆకుల సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఎదుట డిహెచ్‌పిఎస్ నిరసన




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లాలోఅంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రొంటాల దేవా మాట్లాడుతూ పార్లమెంటులో బిజెపి ఎంపీ, కేంద్రం హోంశాఖ మాత్యులు అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌ని కించపరిచినందున భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆమిత్‌షాను మంత్రి పదవి నుండి వెంటనే బర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ధర్మసాగర్ మండ ల కార్యదర్శి రాజారపు రత్నం, హసన్పర్తి మండల అధ్యక్షులు వాస్కుల భరత్, ధర్మసాగర్ మండల సహాయ కార్యదర్శి రాజారపు దేవయ్య, హసన్పర్తి మండల ఉపాధ్యక్షులుబొడిగె కమలాకర్, రాజారపు శ్రీను, జకరయ్య, రాజు, చంటి, హర్ష, వర్మ, రామ్ చందర్ పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్ కోసం ఎంపిడిఒకు వినతి

**ప్రజాపక్షం/ కమలాపూర్:**కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతీ యువత ఎంతో కాలంగా ఓపెన్ జిమ్ కావాలని ఎదురు చూస్తున్నామని స్థానిక ఎంపిడివో గుండె బాబుకు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామంలోని యువకులు ఓపెన్ జిమ్ కోసం గత కొంత కాలంగా ఎదురుచూస్తున్నప్పటికి అందుబాటులోకి రావడం లేదని, అదే విధంగా ఓపెన్ ట్రాక్ గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేయాలని ప్రగతి యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు బాలసాని చిన్న కుమారస్వామి ఎంపిడివోను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తోడేటి సుందర్, పబ్బు జగన్, ప్రధాన కార్యదర్శి పబ్బు అశోక్, సహయ కార్యదర్శి పచిమట్ల రాజేందర్, సభ్యులు మండ చరణ్, పెరుమాండ్ల ఓంకేశ్, కొత్తకొండ సాయి కుమార్, మండ రాజు, తోడేటి కుమారస్వామి, కొత్తకొండ రాజు, మార్క ప్రదీప్, కొత్తకొండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు అభివృద్ధికీ ప్రత్యేక ప్రణాళిక

### కాంగ్రెస్ నాయకుడు రమేష్‌చందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని పలు గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ చొరవతో ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్లు కాంగ్రెస్ నాయకులు రమేష్‌చందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం గూడూరులో ఏర్పాటుచేసిన విలేకర్లసమావేశంలో ఆయన మాట్లాడుతూ గూడూరు మండల ప్రజల సమస్యలను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడంతోపాటు అసెంబ్లీలో ప్రత్యేకంగా ప్రస్తావించి అహర్నిశలు సమస్యల పరిష్కారంకోసం పాటుపడుతున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్ సహకారంతో ఎమ్మెల్యే గూడూరు మండలంలోని వివిధ గ్రామాల సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు కోసం చిత్తశుద్ధితో ముందుకు సాగుతున్నారని ఆయన తెలిపారు. గూడూరు మండలంలో 10ఏజెన్సీ గ్రామాల్లో వందలాది మంది రైతులు అటవీ భూములను సాగుచేసుకుని జీవిస్తున్నప్పటికీ వారికి పట్టా పాస్‌పుస్తకాలు ఇవ్వకపోవడంతో వ్యవసాయ శాఖ ద్వారా అందాల్సిన పథకాలు, విద్యుత్ వసతి పొందలేకపోతున్నారన్న విషయం ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని రమేష్‌చందర్‌రెడ్డి తెలిపారు. భూభారతి కార్యక్రమం ద్వారా సాగుదారులందరికీ పట్టాలు అందజేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఒక వివిధ గ్రామాలకు ఆర్‌టిసి బస్సులు నడిపేందుకు రాష్ట్ర రోడ్డు రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్ళారని, ఇప్పటికే అధికారులు మట్టెవాడ తదితర గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించారని ఆయన తెలిపారు. బొద్దుగొండ వద్ద 30కరాల భూమి ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం కేటాయించడం జరుగుతుందని, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి స్కూల్ బొద్దుగొండలో ఏర్పాటుచేసే విధంగా చర్యలుతీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. జిల్లా, మండల నాయకులు మాదవపెద్ది ప్రదీప్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకన్న, బోయినపల్లి సతీష్‌రావు,వాంకుడోత్ కొమ్మాలు, చంటిస్వామి, సమ్మెట శ్రీనివాస్, రసమల్ల యాకయ్య, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నాయకపోడ్ దెబ్బ మండల ఇన్‌చార్జిగా సమ్మయ్య



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** నాయకపోడ్ దెబ్బ వెంకటాపురం మండల ఇన్‌చార్జిగా బానారి సమ్మయ్యను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నాయకపోడ్ దెబ్బ ములుగు జిల్లా కో చైర్మన్ గుర్రపు రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన నాయకపోడ్ దెబ్బ ఉత్తర తెలంగాణ జిల్లాల ఇన్‌చార్జి తొలి సమ్మయ్య నాయక పోడ్ హాజరై మాట్లాడుతూ ఆగష్టు 1వ తేదీన భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఎస్‌సి, ఎస్‌టిలకు వర్గీకరణతోనే అన్ని రంగాలలో అభివృద్ధి అని ఏడుగురు జడ్జిల అత్యున్నత ధర్మాసనం తీర్పు ఇవ్వడం ఎస్‌సి, ఎస్‌టిలలోని చిన్న తెగలు, ఉప కులాలకు వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారం సమ సమ సామాజిక న్యాయం అన్ని రంగాలలో సమన్యాయం జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. నాయకపోడ్ దెబ్బ మండల కోఆర్డినేటర్‌గా ఇంద్ల లక్ష్మీ నారాయణ నాయకపోడ్, ఆర్గనైజింగ్ కన్వీనర్‌గా ఉమ్మడి నరసింహానాయక పోడ్, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా బానారి సురేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## వర్ధంతి వేడుకల్లో ప్రణవ్



**ప్రజాపక్షం/ కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ బాలసాని దేవేందర్ తల్లి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ హాజరయ్యారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీల నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పారదర్శకత పాటించాలి

### బిఆర్ఎస్ యువజన విభాగం ములుగు జిల్లా అధ్యక్షుడు కోకిల మహేష్



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక లబ్ధిదారుల విషయంలో పారదర్శకత పాటించే విధంగా అధికారులకు సూచనలు చేయాలని ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోకిల మహేష్ శుక్రవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ జిల్లాలో చాలా మంది పేదలు ఇందిరమ్మ ఇండ్ల కోసం గత సంవత్సర కాలం నుండి ఎదురు చూస్తున్నారని అలాగే వర్షాల వలన చాలా ప్రాంతాలు పూర్తిగా నీట మునిగి ఉన్న నివసిస్తున్న ఇల్లను కోల్పోయారని వారికి మొదటి ప్రాధాన్యత కల్పించి అలాగే ఉద్యమకారులకు, కళాకారులకు వివిధ వర్గాలలో ఉన్నటువంటి అర్హులైన పేదవారందరికి ఇందిరమ్మ ఇండ్లు అందించే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజక వర్గ యువజన విభాగం నాయకులు అన్న తిరుపతి, గన్నెర్ల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్‌పై పెట్టిన కేసులను ఎత్తివేయాలి: మాజీ ఎమ్మెల్యే గండ్ర

### జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో బిఆర్ఎస్ ధర్నా



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కెటిఆర్ ఏసిబి పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ సెంటర్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమణ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, హైదరాబాద్ ను అంతర్జాతీయ స్థాయి నగరాల జాబితాలో చేర్చిన ఘనత కేటీఆర్ దని అన్నారు. ప్రైవేట్ సంస్థ ద్వారా ఫార్ములా ఈ కార్ రేసును నిర్వహించాలని చూశామని, కానీ అనివార్య కారణాల చేత ప్రైవేట్ సంస్థ ఈ కార్ రేసు నుండి తప్పుకుంటే, ఫార్ములా ఈ కార్ రేసు ఎక్కడ హైదరాబాద్ నుండి వెళ్ళిపోతుందనే ఉద్దేశ్యంతో హెచ్ఎండిఏ చట్టాల పరిధిలోనే ఫార్ములా ఈ కారు రేసుకి నిధులు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్ధు, కౌన్సిలర్లు బానోతు రజిత, ఎడ్ల మౌనిక శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు, టిబిజికెఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర హోం శాఖ మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం



డిహెచ్ పిఎస్‌చే **ప్రజాపక్షం/ధర్మసాగర్ :** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో నీ అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్మసాగర్ మండల దళితక్కుల పోరాట సమితి మండల కార్యదర్శి రాజారపురత్నం ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కార్యదర్శి రెంటాల దేవా, సీనియర్ సీనియర్ నాయకులు బట్టు మల్లయ్య మాట్లాడుతూ ఒక ఉన్నతమైన పదవిలో ఉండి రాజ్యాంగాన్ని అంబేద్కర్‌ని పలుమార్లు అవమానించడం సరైన పద్ధతి కాదని, రాబోయే రోజులలో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. హోం మంత్రిగా ఉండి అంబేద్కర్‌ని అవమానించినందుకు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటాలు తెలంగాణ రాష్ట్రాల్లో ఉదృతం చేస్తామని హెచ్చరించారు. బిజెపి మతోన్మాద రాజకీయ నాయకుల్లారా ఇప్పటికైనా కళ్లు తెరిచి మత పిచ్చిలో ఉండకుండా ప్రపంచ దేశాలలో గౌరవించబడుతున్న మన భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని అవమానించడం సరికాదని హెచ్చరించారు. కొట్టే వెంకటేష్ , ధర్మసాగర్ మండల సహకార దర్శి రాజారపు దేవన్న, హసన్పర్తి మండల ఉపాధ్యక్షులు బోడిగే కమలాకర్, కొట్టే ప్రభాకర్, రాజారపు శీను, జకరయ్య, డిహెచ్ పిఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ ఒ

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ములుగు మండలంలోని రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, జంగాలపల్లిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్‌ను జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ జంగాలపల్లి, రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వైద్య సేవల కొరకు వచ్చిన రోగులతో మాట్లాడుతూ వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రాయిగూడెం ఆరోగ్య కేంద్రంలోని మందుల నిల్వ ఉన్న గదిని పరిశీలించి అందుబాటులో ఉన్న మందుల వివరాలను అడిగి తెలుసుకొని మందుల నిల్వల రిజిస్టర్‌ను పరిశీలించారు. అందుబాటులోని మందులను ముందస్తుగానే ఇండెంట్ పెట్టుకొని మందులను సమకూర్చుకోవాలని సిబ్బందికి తెలిపారు. రోగులకు పరీక్షలు చేసే గదిని పరిశీలించి, పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సమయపాలన పాటించకుండా మెరుగైన వైద్య సైవలు అందించని సిబ్బందిపై జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను 100 శాతం లక్ష్యాలను సాధించని, నిర్లక్ష్య ధోరణి ఉన్న సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జంగాలపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్ నవ్యరాణి, డాక్టర్ నాగ అన్వేష్, డాక్టర్ శ్రవణ్, సీనియర్ అసిస్టెంట్ అన్నపూర్ణ, సూపర్‌వైజర్ నిర్మల మేరీ, స్టాఫ్ నర్స్ సత్యకుమారి, ల్యాబ్ టెక్నీషియన్ సుజాత, ఆరోగ్య కార్యకర్త శ్రీలత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జిగా కుమార్

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** తరిగొప్పుల మండల కేంద్రానికి చెందిన కొండ కుమార్‌ను బిఆర్‌ఎస్ సోషల్ మీడియా ఇంచార్జిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొండ కుమార్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీ తనను సోషల్ మీడియా ఇంచార్జిగా ప్రకటించినందుకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి, మండల పార్టీ అధ్యక్షులకు, అధికార ప్రతినిధికి, నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజులలో గతంలో చేసిన ప్రభుత్వ పనులను సోషల్ మీడియా వేదికగా ప్రజలలోకి బలంగా తీసుకెళ్లానని, భవిష్యత్‌లో పార్టీని అధికారంలోకి తేవడానికి సోషల్ మీడియాను శక్తివంతంగా తయారుచేస్తామని తెలిపారు.

## అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

**ప్రజాపక్షం/కాటారం:**బాబ సాహెబ్ అంబేద్కర్ ను అవమాన పరిచిన కేంద్ర మంత్రి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు,నియోజక వర్గ అధ్యక్షుడు బొడ్డు రాజబాపు డిమాండ్ చేసారు.శుక్రవారం మండలకేంద్రంలో డివైఫ్ఐ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంట్ సమావేశాల్లో ప్రసంగిస్తూ అంబేద్కర్ అనేపదం ఫ్యాషన్ గా మారిందని హేళన చేయడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేదంటే ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని అన్నారు.దేశ ప్రజల హక్కులను ప్రసాదించిన మహోన్నీయున్నిహేళన చేయడం సరికాదని ఎస్సీఎస్టీ బీసీ మైనారిటీ ప్రజల జీవించే హక్కులను ప్రసాదించిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు.ప్రజల సమానత్వాన్ని ఆకాంక్షించిన అంబేద్కర్‌ను విస్మరించడానికి అమిత్‌షా ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు పోచయ్య,దళిత సంఘం నాయకుడు కాల్వల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ఆన్‌లైన్ వెబ్‌సైట్ tgobmms ద్వారా ఉచిత కుట్టు యంత్రం కోసం దరఖాస్తు చేసుకున్న వారు తమ దరఖాస్తు ఫారమ్, ధృవపత్రాల ఫోటోకాపీలను డిసెంబర్ 21నుండి సంబంధిత మైనార్టీ సంక్షేమ కార్యాలయాలలో సమర్పించడం తప్పనిసరి కాదని వారు ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఇద్దరు మహిళా దొంగలు అరెస్టు

**ప్రజాపక్షం/కమలాపూర్:** 19న మండలంలోని ఉప్పల్ గ్రామానికి చెందిన పోతరాజు కుమారస్వామి ఇంట్లో 20 వేల రూపాయల విలువ గల ఇత్తడి వస్తువులు, ప్యాంట్లు, ఇతర గృహ సామాగ్రిలను దొంగలించిన ఇల్లందకుంట మండలం కరీంనగర్ జిల్లాకు చెందిన దుగ్యాల శాంత, ఉండ్రాతి జ్యోతి అను ఇద్దరు మహిళలను శుక్రవారం అరెస్టు చేసినట్లు కమలాపూర్ సిఐ హరికృష్ణ తెలిపారు.

# మెనూ ప్రకారం నాన్యమైన భోజనం అందించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంట గది,స్టోర్ రూ,డైనింగ్ హాల్ లను తనిఖీ చేసారు.అనంతరం విద్యార్థులకు అందిస్తున్న భోజనం పరిశీలించి మెనూ ప్రకారం భోజనం,అల్పాహారం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో పాఠాలు చదివించి అభినందించారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరితతో మాట్లాడి పాఠశాలలో పరిశుభ్రత పాటించాలని,విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని అన్నారు. పాఠశాల ప్రక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించి ఎంపిడిఓ వెకటేశ్వర్లు ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాటారం సబ్‌కలెక్టర్ మయాంక్ సింగ్,తహసీల్దార్ కృష్ణ,పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎసిపి దేవేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** వరంగల్ కమిషనరేట్ సిపి అంబర్ కిషోర్ ఆదేశాల మేరకు హనుమకొండ ఎసిబి దేవేందర్ రెడ్డి, హనుమకొండ టౌన్ సిఐ సతీష్, ఆధ్వర్యంలో శుక్రవారం రౌడీషీటర్ల పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. డిసెంబర్ 31ఆసాంఘిక కార్యక్రమాలు చేయకుండా అలాగే అమాయకమైన ప్రజలను వేధించకుండా, ల్యాండ్ సెటిల్మెంట్ దందాలో చేరకుండా ఉండడానికి ఎసిబి దేవేందర్ రెడ్డి, రౌడీ షీటర్‌లను పిలిపించి మందలించడం జరిగింది. ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా రౌడీషీటర్ల మీద పిడి యాక్టివ్ పెడతామని హెచ్చరించారు.

# అయోధ్యకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, ఏదునూరి అయోధ్య మృతి చెందగా, శుక్రవారం, స్టేషన్ ఘణపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, బీఆర్ఎస్ నాయకులు, మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వాడే మాట్లాడుతూ, అయోధ్య మృతి చెందడం, పార్టీకి తీరని లోటు అని, ఆయన మృతి పట్ల వారి కుటుంబాన్ని ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ, మాజీ మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు, ఏదునూరి వీరన్న, గ్రామ శాఖ అధ్యక్షులు, కే.మిడి యాదగిరి, నాయకులు, కేల్లపు లక్ష్మీనారాయణ, లింగాల వెంకటేష్ బంద్రు సత్యనారాయణ, గూటం రవి, వెంకటేష్, బాల్నే సత్యనారాయణ, వేముల్ల శ్రీను, గట్ట గల్ల శ్రీహరి, లింగాల వెంకటేష్, మహేశ్వరం వెంకటేష్, ఆకుల రాజు, నాగిడి నర్సిరెడ్డి, పాల్గొన్నారు.

# అమిత్‌షాను మంత్రి పదవీ నుంచి తొలగించాలి

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి



**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండల కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంట్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలపై నిరసన కార్యక్రమం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మైల జయరాంరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా కేంద్ర హోం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా కేంద్ర హోం మంత్రి అయినా అమిత్‌షా అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు. సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిరంగాల జాతి నిర్మాణం కోసం పాటుపడిన అంబేద్కర్ మత విశ్వాసాలు మీద ఆధారపడిన దైవభావనతో పోల్చి తక్కువ చేయడం మనువాద లక్షణమన్నారు. అదేవిధంగా దేశంలోని సబ్బండ వర్గాలకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశాజ్యోతి అని ఆయన జోలికి గాని రాజ్యాంగం జోలికి గాని వస్తే దేశంలోని పీడితులు, దళితులు, బహుజనులు, సమస్త సబ్బండ వర్గాలు ఓటు ద్వారా తగిన సమయంలో బిజెపి పార్టీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. వెంటనే కేంద్ర హోం మంత్రి పదవి నుండి తొలగించి దేశ ప్రజలు క్షమాపణ చెప్పించాలని లేనియెడల అన్ని కులాల ప్రజా సంఘాలు పార్టీలు అంబేద్కర్ సంఘాలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు ఉధృత చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి జిల్లా హ్యూమన్ రైట్స్ చైర్మన్ బండా జగన్మోహన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపల్లి వెంకటేశ్వర్లు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి తూడి భగవాన్‌రెడ్డి, ఎస్‌టి సెల్ మండల అధ్యక్షులు చాదా మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించాలి

## బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని శాంతియుతంగా నిరసన తెలుపడానికి పిలుపునిస్తే పోలీసులు ఆటో యూనియన్ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మార్పు వస్తుందని మోసపోయారని, మహాలక్ష్మి పథకంతో ఆటో కార్మికులు రోడ్డున పడ్డారని, రేవంత్ ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలో 28 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యకు పాల్పడ్డారని, వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో నవ తెలంగాణ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కందికొండ శ్రీను, గౌరవ సలహాదారులు పేడం వెంకటేశ్వర్లు, మాదన్నపేట అడ్డా అధ్యక్షుడు నర్సయ్య, కరుణాకర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# బోనాలు, పోతరాజుల ఆకృతుల్లో నిరసన

## 11వ రోజు కొనసాగుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**సర్వ శిక్ష ఉద్యోగాలను క్రమబద్ధీరించాలని విద్యాశాఖ సమగ్ర శిక్షా విభాగం కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట చేస్తున్న సమ్మే శుక్రవారం 11వ రోజుకు చేరుకుంది. పోత పోతరాజుల వేషాదరణ, బోనాలతో సమగ్ర శిక్ష ఉద్యోగులు భారీ ర్యాలీ తీశారు. చిట్యాల, చెందిన కుమార్, భాస్కర్ పోతరాజుల వేషాధనలు ఆకట్టుకున్నాయి. స్పెషల్ ఆఫీసర్లు చల్ల సునీత, నాగపురి స్వప్న, చంద్రకళ, కనక లక్ష్మి నెత్తిన బోనాలు ఎత్తుకొని భూపాలపల్లి రోడ్డు మైసమ్మ ఆలయం వద్దకు సమగ్ర శిక్ష ఉద్యోగులతో ర్యాలీగా వెళ్లారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అంతకు ముందు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రేగుల సహదేవ్, కంకల రాజయ్య, క్రాంతికుమార్, జానకి రామ్ హాజరై మాట్లాడుతూ, గత 18 సంవత్సరాలుగా సేవలందిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అధ్యక్ష, కార్యదర్శి ఎం.డీ చాంద్ పాషా, తోకల వేణు, మహిళా అధ్యక్షురాలు చల్ల సునీత, ఎస్ వో మనోరమ, మహేందర్, సుదర్శన్, చంద్రకళ, తిరుపతి, రాజు, నరేష్, శ్రీనివాస్,అసిఫ్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను వినియోగించుకోవాలి

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:**ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు వినియోగించుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జలంధర్ అన్నారు. మండలంలోని బండ్ల గూడెం గ్రామంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో, ప్రభుత్వం అందజేసిన, దుప్పట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, శీతాకాలంలో, విద్యార్థులు చాలికి తట్టుకోలేక, ఇబ్బందులు పడుతున్నారని, విషయాన్ని ప్రభుత్వం గుర్తించి, విద్యార్థులకు దుప్పట్లు పంచడం మంచి విశేషం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, పి.విష్ణుమూర్తి, కస్తూర్బా గాంధీ ప్రిన్సిపల్, ఎల్.అన్నపూర్ణ, కస్తూర్బా గాంధీ, ఉపాధ్యాయురాలు, సిబ్బంది పాల్గొన్నారు.

# దుప్పట్ల పంపిణీ



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని పెద్ద కొరుపోలు లోనీ కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం మండల విద్యాధికారిణి రత్నమాల పాఠశాలలోని 149 మంది విద్యార్థినిలకు ప్రభుత్వం అందించిన దుప్పటను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నదని, బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలనే, ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం బాలికలకు ఏ చిన్న అసౌకర్యం కలగకుండా ఉండాలని చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని దుప్పట్లు పంపిణీ చేసిందని ఆమె అన్నారు. విద్యార్థినిలు తల్లిదండ్రులకు, ప్రభుత్వానికి, పాఠశాలకు, ఉపాధ్యాయులకు, మంచి పేరు తేవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు గంగా మహేశ్వరి, సరిత, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ అర్చకుల ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు శుక్రవారం నిర్వహించారు. 37వ రోజు మహా అన్నదానం దాతలు అంద్రు రాజేంద్రప్రసాద్ రెడ్డి వనజ, గురజాల అయ్యప్ప స్వాముల గురుస్వామి మర్రి యాదగిరి, తమన్నా ఎంటర్ప్రైజెస్ రంజిత్, రాజు, కల్లూరి రమేష్ కల్పన, కొనుకటి రాణి వెంకటరెడ్డి, రజినీకాంత్, శ్రీనివాస్, నాడెం శ్రీనివాస్ సరిత దంపతలుతోపాటు మరి కొంతమంది పాల్గొని స్వామివారి అభిషేకం నిర్వహించారు. అనంతరం మాలదార స్వాములకు, భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, అధ్యక్షులు సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, మాదారపు చంద్రశేఖరం, శ్రీరాం ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, శ్రీరాముల శంకరయ్య, బండారుపల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్, వజినేపల్లి శ్రీనివాస్, భూపతి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్య శిబిరం

**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బంజరపల్లిలో శుక్రవారం జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ నెక్కొండ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు గర్భ కోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని, నిర్వహించారు. ఈ శిబిరంలో లేగ దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమం నెక్కొండ పశు వైద్యాధికారిణీ డాక్టర్ మమత, ఆధ్వర్యంలో జరిగింది. శిబిరంలో ఉచిత పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ పశు వైద్య శిబిరంలో గ్రామంలోని 83 పశువులు రాగా ఇందులో 55 పశువులు ఎదకు రానివి, 23 లేగ దూడలు, వీటికి నట్టల నివారణకై మందులు సరఫరా చేశారు. ఐదు పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు నిర్వహించారు. శిబిరంలో యేల్.యస్.ఏ మురళి, గోపాలమిత్ర సూపర్వైజర్ కె రఘువీర్ గోపాలమిత్రలు రావుల రాజు, రామరాజు, బిక్షపతి, పశుమిత్రలు శారద, చిన్ని, వీరితోపాటు గ్రామ పాడి రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్లను ముందస్తు అరెస్ట్

ప్రజాపక్షం/శివ్వంపేట : ఆటో డ్రైవర్లు తలపెట్టిన చలో అసెంబ్లీ ముట్టడిని కట్టడి చేయడానికి శుక్రవారం శివ్వంపేటలో ఆటో డ్రైవర్లను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. శాసనసభ సమావేశాలకు విఘాతం కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తూప్రాన్ డీఎస్పీ సూచనలతో శివ్వంపేట ఎస్ఐ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఆటో డ్రైవర్లను ముందస్తు అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసులు అరెస్ట్ చేసిన ఆటో డ్రైవర్లలో ఎండీ చాంద్, మహేష్, లింగరాజు, ఇబ్రహీం, ప్రశాంత్, మల్లేష్, నిఖిల్, ఆంజనేయులు, తదితరులు ఉన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ దేవదాసు, సిబ్బంది హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు

ప్రజాపక్షం/శివ్వంపేట:వ్యక్తి అదృశ్యమైన ఘటన శివ్వంపేట మండలం సికింద్లాపూర్ పంచాయతీ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పిట్టలవాడకు చెందిన పిట్టల సునీత తన భర్త విక్రం, పిల్లలతో కలిసి రోజులాగే గురువారం రాత్రి తిని పడుకున్నారు. శుక్రవారం ఉదయం లేచేవరకు పిట్టల విక్రం కనిపించలేదు. తెలిసిన వారి వద్ద, బంధువుల వద్ద వెతికినా ఆచూకి లేదు. దీంతో గోమారం శివారు లోని చెరువు వద్ద వెతుకుతుండగా అక్కడ చెప్పులు, బట్టలు, ఫోన్ ఉన్నాయి. కానీ తన భర్త ఆచూకి లేకపోవడంతో పిట్టల సునీత తన భర్త విక్రం కనిపించడం లేదని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు తగవు

ప్రజాపక్షం/పాపన్నపేట: భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బిఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని, కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వాఖ్యాలపై మండిపడుతూ శుక్రవారం మండల కేంద్రమైన పాపన్నపేట రోడ్డుపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఆయా గ్రామాల నుండి వచ్చిన అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆయన దిష్టి బొమ్మను దహనం చేశారు. నాయకులు మాట్లాడుతూ మరోసారి ఇలాంటి సంఘటన పునరావృతమైతే రాష్ట్ర బంద్ కు పిలుపునిస్తామని హెచ్చరించారు. మహేందర్, ఉపేందర్, మహేష్, కృష్ణ, ప్రశాంత్, హరీష్, సందీప్, మిస్బూర్ దావీదు, నాగసాన్ పల్లి కి చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

ప్రజాపక్షం/పాపన్నపేట:మండలకేంద్రమైన పాపన్నపేటలో ఏడుపాయల ఆలయ మాజీ డైరెక్టర్ సుంకరి కృష్ణ గురుస్వామి స్వగృహంలో శుక్రవారం ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ నిర్వహించారు. ఈ మహా పడిపూజ బద్దపురం సంగమేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో మహా పడి పూజ నిర్వహించగా పాపన్నపేట, మండలాల నుండి భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. మహా పడి సుంకరి కృష్ణ గురుస్వామి

# 25న 'మెదక్'లో సిఎం రేవంత్ పర్యటన

### కలెక్టర్ రాహుల్ రాజ్



ప్రజాపక్షం/పాపన్నపేట:ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పక్క పణాళిక బద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. ఈ నెల 25 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ జిల్లా పర్యటన, మెదక్ చర్చ్ సందర్శన, ఏడుపాయల వనదుర్గ అమ్మవారి దర్శనం సందర్భంగా శుక్రవారం సంబంధిత అధికారులతో కలిసిఏడుపాయల, పోతాన్ శెట్టి పల్లి రెండవ బ్రిడ్జి వద్ద హెలిప్యాడ్ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 25 న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసియాఖండంలోనే రెండవ అతిపెద్ద కోవెల 100 వసంతాలు పూర్తి చేసుకోవడంతో మెదక్ చర్చి సందర్శన, ఏడుపాయల అమ్మవారి దర్శించుకోనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా ఏడుపాయల కు హెలిప్యాడ్ లో రానున్న తరుణంలో హెలిప్యాడ్ ల్యాండింగ్ స్థలం, ఆలయ ప్రాంగణం పరిసరాలు, ప్రదేశాలు పరిశీలించి సలహాలు చేశారు. సమయం తక్కువ గా ఉన్నందుకు ఆయా శాఖల అధికారులు సమన్వయం తో పనులు చేపట్టి ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

# ఆటోడ్రైవర్ల ముందస్తు అరెస్టు



ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండల కేంద్రంగా శుక్రవారం రోజున రాష్ట్ర ఆటో యూనియన్ పిలుపుమేరకు ఆటో డ్రైవర్ల చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న ఆటో డ్రైవర్లను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిత్యం రోడ్లపై అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని జీవనం కొనసాగిస్తున్న ఆటో డ్రైవర్లకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. గత ప్రభుత్వం హైదరాబాదులో హోలో, క్యాబ్,లాంటి వాహనాలను తీసుకు వచ్చి ఆటో డ్రైవర్లకు తీరని అన్యాయం చేసిందన్నారు. ఇప్పటి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వల్ల ఆటో డ్రైవర్ల పరిస్థితి దినస్థితికి మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెల ఆటో డ్రైవర్ కు 12000 రూపాయలు ఇచ్చి మాట నిలబెట్టుకోవాలి అన్నారు. నిత్యం గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించే వ్యక్తి మొట్టమొదటిగా ఆటోడ్రైవర్ అని అన్నారు. ఆర్టీసీ అంబులెన్సులు ఆపదలో రాకపోయినా ఆపదను గమనించి అత్యవసర సేవలందించే వ్యక్తులు ఆటో డ్రైవర్ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆటో డ్రైవర్లకు నెలకు 12 వేల రూపాయలు ఇచ్చి మాట నిలుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు అబ్దుల్ పాషా, జాలపోచయ్య, తాడెం మల్లేశం, షాదుల్, చాంద్ పాషా, సాయి, అప్సర్, బాబుమియా, ఉదయ్ పాల్గొన్నారు.

# పుస్తకాలు చదివేలా విద్యార్థులను ప్రోత్సహించండి



ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః గ్రంథాలయాల ప్రాముఖ్యత విద్యార్థులకు తెలిపి విద్యార్థులు గ్రంథాలయ పుస్తకాలను చదివేలా చూడాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. కంకోల్ ప్రాథమిక పాఠశాలలో రేడ్ లు రూమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇన్సెక్షన్స్ ప్రోగ్రాంలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రిసెప్షెన్స్ లో భాగంగా ఒకటవ తరగతి విద్యార్థుల పైన ఉపాధ్యాయులు ఎక్కువగా దృష్టి పెట్టాలని దానితో పాటుగా గ్రంథాలయ పుస్తకాలను కూడా వాడాలని కలెక్టర్ తెలిపారు. గ్రంథాలయం యొక్క ప్రాముఖ్యత వాటి నిర్వహణ గురించి చర్చిస్తూ ప్రతిరోజు పిల్లలు టైం ప్రకారం గ్రంథాలయ పుస్తకాలను సద్వినియోగం చేసుకొనేలా చూడాలని కలెక్టర్ సూచించారు. లైబ్రరీకి సంబంధించి మెటీరియల్స్ గురించి డికోటబుల్ బుక్స్ ఒకటవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎంతగానోఉపయోగపడుతాయన్నారు.పుస్తకాల పంపిణీ వినియోగం గురించి కలెక్టర్ వివరించారు. చిన్నారులు నాటక కార్యక్రమం నిర్వహించారు. ఈ సదర్భంగా అందించిన డి కోటబుల్ బుక్స్ పేరెంట్స్ క్యాలెండర్, ను కలెక్టర్ వల్లూరు క్రాంతి డీఈఓ వెంకటేశ్వర్లు ఎంఈఓ భీమ్ సింగ్ ఎంపిడివో హరి నందన్‌రావు , మండల ప్రత్యేక అధికారి రామాచారి కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు తుకారం లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు శైలజ, పాఠశాల ఉపాధ్యాయులు, సంతోష్మ్మ, వినోద్ ,మనిత రాణి , దేవిక లావణ్య రూమ్ లు రేడ్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ తేజస్వీని , లిటరసీ ఫెసిలిటేచర్ సంధ్య విజయశ్రీరవి పాల్గొన్నారు.

## కిష్టయ్య మృతికి నివాళులర్పించిన నాయకులు

ప్రజాపక్షం/శివ్వంపేట : మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు పెద్దపులి కిష్టయ్య (80) శుక్రవారం కన్నుమూశారు. గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న కిష్టయ్య తుది శ్వాస విడిచిన విషయం తెలుసుకున్న నాయకులు, అభిమానులు మృతదేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించారు. అందరికి ఆదర్శప్రాయంగా, అందరిలో కలుపుగోలుగా ఉండే కిష్టయ్య మృతితో పిల్లుట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్న యి , ఆలయ కమిటీ చైర్మన్ రాఘవ రెడ్డి బెస్త కిష్టయ్య, పిల్లి వెంకటయ్య, ఏసాములు, మానవ హక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బబ్బురి వెంకటేష్ యాదవ్, హెడ్ కానిస్టేబుల్ జనుముల నెల్లూరు, గణేష్, గంగుల రాంరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బుర్ర మహేష్ గౌడ్, చింత స్వామి, మాజీ ఎంపీటీసీ గొల్ల నాగయ్య, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బాసంపల్లి శ్రీధర్ గౌడ్, బీజేపీ మండల అధ్యక్షులు పెద్దపులి రవి, ప్రధానకార్యదర్శి గుల్లయ్యగారి సుదర్శన్, గ్రామకమిటీ అధ్యక్షులు బొంది శ్రీనివాస్ గౌడ్,విద్యా కమిటీ చైర్మన్ పిల్లి మధు, పెద్దపులి సతీష్, గుల్లయ్య గారి శ్రీనివాస్,బుర్ర మురళీ గౌడ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పెద్దపులి యాదగిరి, పెద్దపులి ఆంజనేయులు, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ వీరప్పగారి శంకర్, గునంగారి రాజు, స్వర్గీయ కిష్టయ్య మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు.

# గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటనకు సర్వం సిద్ధం

ప్రజాపక్షం/కొల్చారం: 22వ తేదీన కొల్చారం మండలం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మెదక్ చర్చ్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాలలో పర్యటన ఉన్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కొల్చారం సాంఘిక సంక్షేమ పాఠశాల లోడైనింగ్ హాల్, డార్మెటరీ, పరిసర ప్రాంతాలను అందుకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్లు శుక్రవారం పరిశీలించారు. గవర్నర్ పర్యటన రూట్ మ్యాప్ ను ప్రకారం పర్యటన కు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. గవర్నర్ రాక మొదలుకుని, కార్యక్రమాలు పూర్తిచేసుకుని తిరిగి బయలుదేరే వరకూ షెడ్యూల్ ప్రకారం పర్యటన సాగేలా ఏర్పాట్లను గురించి చర్చించామన్నారు. నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, కొల్చారం తాసిల్దార్ గఫర్, ఎంపీడీవో కృష్ణవేణి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు ఎంపిక



ప్రజాపక్షం/పాపన్నపేట: జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల కోసం కబడ్డీ జూనియర్ జిల్లా జట్లు ఎంపికలు మండల పరిధిలోని యూసుఫ్ పేటలో ఉన్నత పాఠశాల మైదానంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కబడ్డీ పోటీల్లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. బాలుర విభాగంలో 125 మంది, బాలికల విభాగంలో 75మంది పాల్గొనగా ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను 12 మంది చొప్పునా రెండు జట్లకు ఎంపిక చేశారు. ఎంపికైన బాలికలు ఈ నెల 22 నుండి 25 వరకు హక్కింపేట మేడ్చల్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో, బాలురు ఈనెల 27 నుండి 30 వరకు జనగాంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్, సభ్యులు కుమార్, శ్రీకాంత్, శశికుమార్, రాజాగౌడ్, రవి, తదితరులున్నారు.

## కష్టపడి మంచి ఫలితాలు సాధించాలి

ప్రజాపక్షం/నిజాంపేట్ : పదవ తరగతి విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని నిజాంపేట మండల విద్యాధికారి యాదగిరి అన్నారు. ఆయన రాంపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సూచించారు. రాంపూర్ ఉన్నత పాఠశాలను ప్రార్థన సమయంలో సందర్శించడంతోపాటు తొమ్మిదవ తరగతి పదవ తరగతి విద్యార్థుల తరగతి గదినీ బోధనలను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు ఇష్టపడి చదవాలి అని, విషయాన్ని అవగాహన చేసుకుని చదవాలి అని, మంచి జీపిఎ సాధించాలని సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మారెడ్డి ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్, సుకన్య, నరేష్, చంద్రకాంత్, కుమారస్వామి, షాదుల్ పాల్గొన్నారు.

## రూ.7.46 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాష్ట్ర సెట్విన్ కార్పోరేషన్ చైర్మన్ ఎస్ .గిరిధర్ పార్లమెంట్ కాంగ్రెస్ నేత డాక్టర్ ఎస్. ఉజ్వల్ రెడ్డిలు మంజూరు చేయించగా కాంగ్రెస్ నాయకులు వాటిని లబ్ధిదారులకు అందజేశారు. జహిరాబాద్ పట్టణంలో జహీరాబాద్ ,న్యాల్కల్ ,కోహిర్ మండలాలకు చెందిన వివిధ గ్రామాల భాధిత కుటుంబాలకు శుక్రవారం చెక్కులను పంపిణీ చేసారు. జహిరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ గెస్ట్ హౌస్‌లో లబ్ధిదారులకు 7.46 లక్షల చెక్కులు అందజేశారు.కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు పి. నర్సింహారెడ్డి, మాజీ వైస్ ఎంపిపివి రాములు ,సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి, మాజీ కౌన్సిలర్ శేఖర్, యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.జగదీశ్వర్ రెడ్డి ,బి. మల్లిఖార్జున్ సోమప్ప, రాములు తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్‌పై కక్ష సాధింపు చర్యలు తగవు

**ప్రజాపక్షం/బెజ్జంకి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమై కేటీఆర్‌పై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడటం తగదని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాజాకీయ కక్ష్య సాదింపు చర్యల్లో భాగంగా తెలంగాణ,హైదరాబాద్ బ్రాండ్ ఇమేజిని దెబ్బ తీసే దుందుడుకు చర్యలకు రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారని అన్నారు.

## కాంప్లెక్స్ ఎరువులు వినియోగించాలి

**ప్రజాపక్షం/సిద్ధిపేట అర్బన్:** అంతర్జాతీయ రాజకీయ పరిస్థితుల వలన డిఎపి దిగుమతులు తగ్గిపోవడం,దేశీయంగా ముడి సరుకు ధరలు పెరిగి ఉత్పత్తి తగ్గిడం జరిగిందని,డిఎపి లభ్యత కొంత వరకు తగ్గిన విషయం దృష్టిలో పెట్టుకొని రైతులు యాసంగి పంటలకు డిఎపి రసాయన ఎరువుకు ప్రత్యామ్నాయంగా కాంప్లెక్స్ ఎరువులను వినియోగించాలని సిద్దిపేట అర్బన్ మండల వ్యవసాయ అధికారి శ్రీనాథ్ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా ఉపయోగించే రసాయన ఎరువులలో ముఖ్యమైన ఎరువు డిఎపి అని,పంటల పెరుగుదలకు అవసరమైన నత్రజని,బాస్వరం పోషకాలను అందించడానికి డిఎపిని మించిన ప్రత్యామ్నాయం లేదని,అంతర్జాతీయ దిగుమతులు తగ్గడం వలన దేశీయంగా ఉత్పత్తి తగ్గిందన్నారు. ప్రస్తుతం యాసంగి పంటలకు డిఎపికి ప్రత్యామ్నాయంగా వాడుకోదగిన సూటి,కాంప్లెక్స్ ఎరువులపై రైతులకు,డీలర్లకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. డిఎపి ఎరువుకు ప్రత్యామ్నాయంగా వరి పంటకు కాంప్లెక్స్ ఎరువులలో102626,143514 ఉపయోగించాలని తెలిపారు.

## కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలి

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** ఆశా వర్కర్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేసి కనీస వేతనం 26వేల రూపాయలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియూ రాష్ట్రకార్యదర్శి పద్మశ్రీ డిమాండ్ చేశారు. ఆశావర్కర్ల బస్ జాత సిద్దిపేట జిల్లాకు విచ్చేసిన సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా నుండి సిద్దిపేట ప్రెస్‌క్లబ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఆశాలు పది లక్షల మంది పనిచేస్తున్నారని , గత 30 సంవత్సరాల నుండి కమ్యూనిటి హెల్త్ వర్కర్లు, గత 20 ఏండ్లుగా ఎన్‌హెచ్ స్కీంలో పనిచేస్తున్నారన్నారు. వీరంత మహిళలు బడుగు, బలహీనవర్గాలకు చెందినవారన్నారు. వీరంత నిరంతరం పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారన్నారు. కరోనా మహామ్మారి కాలంలో ఆశలు ముందు వరుసలో ఉండి ప్రజలకు సేవలు అందించారన్నారు. డబ్లుహెచ్ఓ అంతర్జాతీయ సంస్థ ఆశావర్కర్లకు గ్లోబల్ హెల్త్ లీడర్ అవార్డును సైతం అందించిందన్నారు. ఆసుపత్రుల్లో డెలివరీలు సంఖ్యను పెంచటంలో ఆశాలు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు.

# తక్షణమే ప్రజలకు క్షమాపణ చెప్పాలి

**ప్రజాపక్షం/ హత్నూర :** బాబాసాహెబ్ అంబేద్కర్‌పై పార్లమెంటు సాక్షిగా అనుచిత వాక్యాలను ఖండిస్తూ బేషరుత్తుగా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆల్ ఇండియా సమతా సైనిక రాష్ట్ర ఉపాధ్యక్షులు దళిత రత్న సాయిమోల్ల నర్సింగ్ రాజ్ డిమాండ్ చేశారు. మండలంలోని గుండ్ల మాచునూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సభలో అంబేద్కర్ పదే పదే అతడిని స్మరించుకుంటారు .దానికి బదులుగా దేవుడిని స్మరించకుంటే ఏడు జన్మలకు స్వర్గం దక్కుతుంది అనడం సిగ్గుచేటు అన్నారు. కేంద్ర మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను ఆలిండియా సమతా సైనిక దళ్ ఆద్వర్యంలో ఖండిస్తున్నమన్నారు. ఆయన మాట్లాడిన పదాలను వెనక్కు తీసుకొని బే షరతుగా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అద్యక్షులు సాయమెల్లా రాజు, మహేష్, గౌతమ్, రత్న, లింగరాజు లోకేష్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ ఏరియాలో ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రారంభం

**ప్రజాపక్షం/ సంగారెడ్డిప్రతినిధి:**ఎస్ఎస్ఎస్‌సి(సోసైటీ ఫర్ సెంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్) ఆద్వర్యంలో పాశమైలారం ఇండస్ట్రియల్ ఏరియాలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా పాశమైలారం ఇండస్ట్రీయల్ ఏరియాలో అధిక ట్రాపిక్ రద్దీ దృష్ట్యా నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి సోసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్ ఆద్వర్యంలో పాశమైలారం ఇండస్ట్రీయల్ యా ట్రాఫిక్ పోలీసు స్టేషన్ వద్ద గల కూడలలో ట్రాపిక సిగ్నల్స్ ను ప్రారంబించడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. వాహనాదారులు ట్రాపిక్ నియమాలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలని ,ట్రాపిక్ సిగ్నల్స్ జంఫ్ చేసినట్లయితే హైజల్యూషన్ గల ఎయం పి ఆర్ సిసి కెమెరాల ద్వారా వైన్ విధించడం జరుగుతుందన్నారు. అన్ని పరిశ్రమలకు సంబందించిన యాజమాన్యాలు సోసైటీలో మెంబర్‌గా చేరాలని సూచించారు. ఈ సోసైటీ ద్వారా పరిశ్రమలు పరిశ్రమలలో పనిచేస్తున్న ఉద్యోగుల, మహిళా ఉద్యోగుల భద్రతకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎస్ఎస్ఎస్‌సి సోసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్ ద్వారా సంగారెడ్డి జిల్లాలో పరిశ్రమల భద్రత ,మహిళల రక్షణ ,రవాణా, ట్రాఫిక్ రద్దీ ఫైర్ సేఫ్టీ, ఇండస్ట్రీస్ సెక్యూరిటీ సైబర్ నేరాలు తదితర సమస్యల నివారణకు కృషి చేయడం జరుగుతుందన్నారు. పటాన్ చెరు డియస్పీ రవీందర్ రెడ్డి, ఎస్ఎస్ఎస్‌సి జనరల్ సెక్రటరీ సత్యనారాయణ వివిధ కంపెనీలకు చెందిన పారిశ్రామిక వేత్తలు పటాన్ చెర్వు సబ్‌డివిజన్ ఇన్స్పెక్టర్ లాలునాయక్, నాగరాజు తదితరులున్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు

**ప్రజాపక్షం/సంగారెడ్డిప్రతినిధి:** జహిరాబాద్ మండలం రంజులో ఇంటింటి సర్వే ను కలెక్టర్ క్రాంతి వల్లూరు శుక్రవారం నాడు పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సొంత స్థలం ఉన్న అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లుగా తెలిపారు. ఆమె ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వం 3500 ఇండ్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. అర్హులైన నిరుపేదలకు ఖాళీ స్థలం ఉన్న వారికి మొదటి విడతలో ఇందిరమ్మ, ఇండ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ, ఇండ్లు ఇవ్వడానికి ప్రభుత్వం ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను ఇంటింటి సర్వే జరుపుతున్నట్లు తెలిపారు. సర్వేలో ఖాళీ స్థలం ఉండి ఇల్లు లేని వారికి ఇండ్లు కూలిపోయిన వారికి ఇల్లు శిథిలావస్థలో ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జహిరాబాద్ రెవెన్యూ డివిజన్ అధికారి రామ్ రెడ్డి, తహసీల్దార్ ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

**ప్రజాపక్షం/హుస్నాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో జాతీయ విద్యా విధాన్ని రద్దు చేయాలని అలాగే రాష్ట్రంలో ఉన్న విద్య రంగ సమస్యలను వెంటనే పరిష్కారించాలని కొరుతు అఖిల భాతర విద్యసమాఖ్యా జిల్లా ప్రధాన కార్యదర్శి జెరిపోతుల జనార్ధన్‌తో పాటు మరో నాయకున్ని చలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని అడ్డుకునే కుట్రలో బాగంగా శుక్రవారం ముందస్తుగా హుస్నాబాద్ పోలీసుల అరెస్టు చేశారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని భావించినప్పటికిని ప్రజాపాలనపై ప్రశ్నించినందుకు ఉద్యమకారులను అరెస్టులు చేయడం ఏఐఎస్ ఎస్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాష్ట్రంలోని పలు గురుకులాల్లో విద్యర్థులకు అహారం విషపూరితం చెంది విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఈలాంటి సంఘటనలు పలుమార్లు జరుగుతున్న ప్రభుత్వం మొద్దు నిద్ర విడకపోవడం ఏమిటని ప్రశ్నించారు. అలాగే రాష్ట్రంలో విద్యార్థులు ఉపకారవేతనాలను వెంటనే విడదల చేయాలని డిమాండ్ట్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న జాతీయ విద్యా విధాన్ని రాష్ట్రంలో అమలు చెయవద్దని కొరారు. ఎన్నిక ముందు కాంగ్రెస్ నాయకుల ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అయన డిమాండ్ చేశారు .

## హుస్నాబాద్‌నుండి నాలుగు వైపులా బస్సులు నడపాలి

**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** హుస్నాబాద్ డివిజన్ కేంద్రం నుండి ప్రతి రోజు ఉదయం 4 గంటలనుండి హుస్నాబాద్ డిపోనుండి హైద్రాబాద్, హన్మకొండ,సిద్దిపేట, జనగామ, కరీంనగర్ రూట్లలో అర్ టిసి బస్సులను విధిగా నడిచే విధంగా స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభకర్‌గౌడు,అర్ఎం చొరవ చూపాలని కొరుతూ శుక్రవారం డయల్ యువర్ డి ఎం కార్యక్రమంలోసి సి ఐ రాష్ట్ర సమితి నాయకులు గడిపె మల్లేశ్ వినతిపత్రం ఇచ్చారు. అయన మాట్లాడుతూ హుస్నాబాద్ నుండి ఉదయం 4 గంటలకు హైద్రాబాద్‌కు , కరీంనగర్‌కు, హుజురాబాద్, సిద్దిపేట,రూట్లలో బస్సులను సకాలంలో నడిప్పిందుకు డిఎం శ్రద్ధ చూపాలని కొరారు. అలాగే కరీనంగర్‌రూట్లో ఉదయం కళాశాల విద్యర్థులు కరీంనగర్ వెళ్లు వాగేశ్వరి, చైతన్య,జ్యోతి స్మృతి కళాశాలలకు బిటెక్, డిగ్రీ ఇంటర్ విద్యర్థులకు ఇబ్బంది కలగకుండ 8 గంటల సమయంలో సాయంకాలం ప్రత్యేక బస్సులను నడిపించాలని కొరారు. హైద్రాబాద్ నుంచి రాత్రి 10 గంటల సమయంలో జెబిఎస్ నుంచి హుస్నాబాద్ వచ్చేందుకు బస్సు సౌకర్యం ఏర్పాటుకు డి ఎం శ్రద్ధ చూపాలని కొరారు. గతం లో ఉన్న రూట్లను పునరిద్దరించాలని అలాగే హుస్నాబాద్‌లో డిపొలో డిలక్స్, సూపర్ లగ్జరీ ఎక్స్‌ప్రెస్ బస్సులను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. మొగిలయ్య మరణం కళారంగానికి తీరని లోటు. గత ఏడాది బలగం సినిమలో మొగిలయ్య పాడిన పాటతో కోట్లాది మందితెలుగు ప్రేక్షకులను ఏడ్పించిన నేటికి మరిచి పోలేనిదన్నారు. వరంగల్‌లో వైద్యచికిత్స పొందుతు తుది శ్యాస విడిచిన మొగిలయ్యకు అత్మ శాంతి చేకురాలని అయన భగవంతున్ని కొరారు.

## నూతన మెనూపై ఆరా

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** నూతన మెనూ ఎలా ఉంది... మెనూ ప్రకారం భోజనాలు వండుతున్నారాఅని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు విద్యార్థిలను అడిగి తెలుసుకున్నారు.శుక్రవారం రంజోల్ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సమావేశమై వారిసమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వంట గది స్టోర్ రూమ్ కూరగాయలు ,బియ్యం ,చింత పండు తదితర సామాగ్రి ఎలా ఉందని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు కొత్త మెనూ ప్రకారం భోజనాలు అందించాలని ప్రిన్సిపల్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జహిరాబాద్ రెవెన్యూ డివిజన్ అధికారి రామ్ రెడ్డి, మండల ప్రత్యేక అదికారి బిక్షపతి ఎంపిడిఓ ,తహసీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ ముందస్తు అరెస్ట్

**ప్రజాపక్షం/ హత్నూర:** ఆటో డ్రైవర్ల వివిధ సమస్యలపై ఆటో జేఏసి పిలుపు మేరకు ఛలో ఆటో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి మండలంలోని ఆటో కార్మిక సంఘం నాయకులు వెళుతున్నారన్న అనుమానంతో శుక్రవారం ఆటో డ్రైవర్లను ముందస్తుగా అరెస్టు చేసి హత్నూర పోలీస్ స్టేషను తరలించారు. ఈ సందర్భంగా ఆటో కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లను అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటామని చెప్పిన ఇప్పటి వరకు పట్టించుకోవడం లేదన్నారు.ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అరెస్ట్ అయిన వారిలో సీఐటియు జిల్లా మోటార్స్ ట్రాన్స్పోర్ట్ ఉపాద్యాక్షులు శేఖర్, ఐఎస్‌టియు సి మండల అద్యక్షులు బట్టు మారుతి, రాజు, మండల ఆటో యూనియన్ అద్యక్షులు ఎలకొండ కృష్ణ గౌడ్, నర్సింలు ఆటో డ్రైవర్లు ఉన్నారు.

## వ్యక్తిగత కక్షతోనే కెటిఆర్‌పై కేసు

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** రాష్ట్రంలో కాంగ్రెస్ కక్ష పూరిత పాలన కొనసాగిస్తుందని..వ్యక్తిగత కక్షతోనే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై కేసు నమోదు చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిఆర్ఎస్ నేత రాష్ట్ర నేతలు పాల సాయిరాం, గుండు భూపేష్‌లు పేర్కొన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అవినీతి చేశారని, కాంగ్రెస్ సర్కార్ గోబెల్స్ ప్రచారం చేస్తుందని, ఫార్ములా ఈ రేస్‌లో ఏలాంటి అవినీతి జరుగలేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రతికారపాలనకు .పాపిష్టి పాలనకు నిదర్శమని విమర్శించారు. గత ఏడాది కాలం నుండి కాంగ్రెస్ సర్కార్ బిఆర్ఎస్ నాయకులను నిందించని రోజు లేదన్నారు.తమకు న్యాయస్థానాలపై అపార గౌరవం వుందని,ఉద్యమ కాలంలో సైతం ఇలాంటి ఏన్నో కేసులను ఎదుర్కోన్నట్లు తెలిపారు. ఇలాంటి వాటికి భయపడే పరిస్థితి లేదన్నారు. ఈ రేస్‌కు సంబంధించి అన్ని నిజాలను రాష్ట్ర ప్రభుత్వం దాచిపెడుతుందన్నారు.ఫార్ములా రేస్ వల్ల తెలంగాణ సర్కార్‌కు 700 కోట్ల లాభం జరిగిందని నెల్సన్ సర్వే ఇప్పటికి చెప్పిందని గుర్తు చేశారు. జీవించటానికి ఏంతో అనువైన నగరంగా హైదరాబాద్ ఉండటం వల్ల ఫార్ములా రేస్ ఇక్కడకు వచ్చిందన్నారు. కెసిఆర్‌ను,కేటిఆర్‌ను గత ప్రభుత్వం బదనాం చేయటానికి తెలంగాణ హైదరాబాద్ బ్రాండ్ సిఎం రేవంత్‌రెడ్డి దెబ్బతీస్తున్నారన్నారు. ప్రభుత్వాలు వస్తాయి..పోతాయి కాని ప్రత్యర్థులను ప్రజాక్షేత్రంలో ఎదుర్కోవల్సి తప్పా, ప్రతికార దాడులు చేయటం సరికాదన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి సారయ్య, నాగుల ప్రశాంత్, గుజ్జురాజు, శ్రీకాంత్, రాజశేకర్, నాగరాజు, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## హరీష్, కౌశిక్‌లపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** బిఆర్ఎస్ ఎంఎల్‌ఏలు హరీష్‌రావు, కౌశిక్‌రెడ్డిలపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసులు పెట్టి వారి సభ్యత్వాలు రద్దు చేయాలని టిపిసి రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి డిమాండ్ చేశారు. శుక్రవారం సిద్దిపేట అసిస్టేంట్ పోలీస్ కమిషనర్ మధుకు ఫిర్యాదు చేశారు. ఆనంతరం విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణ శాసనసభలో ప్రాతినిధ్యం వహిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై సిద్దిపేట ఎంఎల్ఏ హరీష్‌రావు, పాడి కౌశిక్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి లు అనుచిత వ్యాక్యలు చేసి, అసభ్యంగా ప్రవర్తించారన్నారు. స్పీకర్‌ను అవమానపర్చిన ఎంఎల్‌ఏలు హరీష్‌రావు, కౌశిక్‌రెడ్డి, పల్ల రాజేశ్వర్‌రెడ్డిలపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## ఎరువుల దుకాణం సీజ్



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండల కేంద్రంలోని ఆగ్రోస్కీ ఎరువుల దుకాణాన్ని వ్యవసాయ అధికారుల సీజ్ చేసారు.ఈ మేరకు శుక్రవారం నకిలీ మందులు అమ్ముతున్నారనే సమాచారం తో వ్యవసాయ అధికారిణి సుప్రజ్యోతి,సహాయ వ్యవసాయ సంచాలకుడు శ్రీపాల్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు.ఈ క్రమంలో 13 లక్షల రూపాయల నకిలీ మందులను గుర్తించి దుకాణాన్ని సీజ్ చేసినట్లు వ్యవసాయ అధికారిణి సుప్రజ్యోతి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు.వారి వెంట వ్యవసాయ విస్తరణఅధికారులు ఉన్నారు.

## ప్రశ్నిస్తే కేసులా...



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయలేని ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తున్నందుకే రేవంత్ సర్కార్ కేటీఆర్‌పై అక్రమంగా ఏసీబీ కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశానుసారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్‌పై నమోదుచేసిన కేసు రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని ఈ రకమైన దుశ్చర్యలు బీఆర్ఎస్ నేతల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయలేవని స్పష్టం చేశారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్‌పై అసెంబ్లీలో చర్చకు పెడితే సమాధానం చెప్పేందుకు రెడీగా ఉన్నట్లు కేటీఆర్ స్పష్టం చేసినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సీఎం నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి చిలువేరు లింగం, నాయకులు చెన్నూరి సంజీవులు, వంగ రామరాజు, తాళ్లపల్లి పోచయ్య, భూక్య జుంలాల్ నాయక్, అంకం రాజారామ్, బత్తిని సూరి, బూస యాదగిరి, మల్యాల సుధీర్, జైపాల్ రెడ్డి, సుంకరి రాజయ్య, ప్రవీణ తదిత

## 29న ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల శాఖ ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు ఈనెల 29న జరుగనున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షులు రేవూరి రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం హాలులో శుక్రవారం జరిగిన ఆర్యవైశ్యుల సమావేశంలో ఆయన హాజరై మాట్లాడుతూ జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్‌కుమార్ ఆదేశాల మేరకు నూతన కమిటీని ఎన్నుకునేందుకు ఈనెల 29న ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 25న నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానున్నట్లు ఆయన తెలిపారు. సేవా దృక్పథం గల అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేయవచ్చునని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిటి చైర్మన్ గందె సోమన్న, మండల శాఖ కార్యదర్శి బోనగిరి శ్రవణ్‌కుమార్, కోశాధికారి దొడ్డ రమేష్, దామశెట్టి సోమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# కెటిఆర్‌పై అక్రమ కేసు పెట్టడం దుర్మార్గం



**ప్రజాపక్షం/ నర్సంపేట :** కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటీఆర్ పైన అక్రమ కేసులు పెట్టి జైల్లో ఉంచాలని చూస్తుందని, ఈ కార్ రేస్ ద్వారా హైదరాబాద్ ప్రతిష్టను ప్రపంచవ్యాప్తంగా పెంచిన కేటీఆర్ పైన అక్రమ కేసు పెట్టడం దుర్మార్గమని నర్సంపేట మాజీ ఎంఎల్‌ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ శాఖ మంత్రిగా మాజీ మంత్రి కేటీఆర్ ఐటీతో పాటు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల పైన అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టాలని కుట్రతో పరిపాలన చేస్తున్నదన్నారు. ప్రజా సంక్షేమం కోసం పాలన చేయడం లేదని, ప్రజలు అనేక రకాల సమస్యలతో సతమతమవుతుంటే పరిపాలనను గాలికొదిలేసి, కుట్ర రాజకీయాలు చేస్తున్నదని విమర్శించారు. తెలంగాణ సాంస్కృతి చరిత్ర పైన దాడి చేస్తున్నది రేవంత్ ప్రభుత్వమన్నారు. తెలంగాణ తల్లి రూపాన్ని మార్చారు, తెలంగాణ గేయాన్ని మార్చారు, తెలంగాణ ఉనికిని, చరిత్రను మార్చే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. తెలంగాణ వ్యతిరేకుల ఎజెండాతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, ఫార్ములా ఈ రేస్ పైన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారం, ఇది దేశ ప్రతిష్టకు భంగం కలుగుతుందన్నారు. ఈ రేస్ లో అవినీతి జరగలేదని స్వయంగా వారి మంత్రి చెపుతున్నారని, కేవలం రూల్స్ వాయులేషన్ మాత్రమే అంటున్నారు. దీనికి ఏసీబీ కేసు ఎలా వర్తిస్తుందో ప్రభుత్వం చెప్పాలన్నారు. ఈ రేస్ ఫార్ములా అంశం పైన అసెంబ్లీలో చర్చ పెట్టమంటే రేవంత్ సర్కార్ ఎందుకు భయపడుతుందో తెలపాలన్నారు. ఓటుకు నోటు తో పట్ట పగలు దొరికిన దొంగ రేవంత్ కుట్రపూరితంగా కక్షతో ఎన్ని అక్రమ కేసులు పెట్టిన న్యాయపరంగా బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన ఎమ్మెల్యే సంవత్సర కాలంలో తెచ్చిన నిధులు జీరో గుండు సున్న అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా, నేను ఎమ్మెల్యేగా తెచ్చిన అభివృద్ధి నిధుల పనులను ఆపి వేసి టెండర్లను రద్దు చే శారన్నారు. గెలిచిన ఎమ్మెల్యే కాంట్రాక్టర్ గా కొత్తగా టెండర్లు వేసి నేను తెచ్చిన నిధులనే అభివృద్ధి పనులుగా చూపిస్తున్నారన్నారు. టియూఎఫ్ఐడిసి నుండి తెచ్చిన రూ. 50 కోట్ల నిధులపైన తప్పుడు ప్రచారం చేసి కోర్టుకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులు ఈరోజు ఏ ముఖంతో ఆ నిధులతో మేము అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్నారన్నారు. టియూఎఫ్ఐడిసి నిధుల పైన గెలిచిన ఎమ్మెల్యే ఒక్కరోజైనా సమీక్ష సమావేశం నిర్వహించారా.. టియూఎఫ్ఐడిసి నిధులను కాంగ్రెస్ ప్రభుత్వమే ఇచ్చిందని చెప్పే ధైర్యం కాంగ్రెస్ నాయకులకు ఉందా అని ప్రశ్నించారు. రూ.6 ఆరు కోట్ల నిధులతో నర్సంపేట మున్సిపాలిటీలో పాకాల ఆడిటోరియంను నిర్మిస్తే ఎందుకు ప్రారంభించడం లేదని, మరో రూ. 6 కోట్లతో మున్సిపాలిటీలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను మంజూరుచేస్తే ఎందుకు పూర్తి చేయడం లేదన్నారు. మెడికల్ కళాశాల జిల్లా హాస్పిటల్ నర్సింగ్ కళాశాలలను పట్టించుకునే దిక్కులేదని, పేద ప్రజల వైద్యాన్ని గాలికి వదిలేశారన్నారు. ఓపీ కొత్త హాస్పిటల్లో.. ఐపి పాత హాస్పిటల్లో నడిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, మున్సిపల్ వైస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ చైర్మన్, మాజీ ఎంపీపీలు జడ్పిటిసిలు, కౌన్సిలర్లు, నియోజక వర్గ మరియు పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నాగారంలో అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం



**ప్రజాపక్షం/నెక్కొండ:** కేంద్ర హోంమంత్రి అమిత్ షా సాక్షాత్తూ రాజ్యసభలో బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ పేరును ఉచ్ఛరిస్తూ చేసిన అహంకారపూరిత వ్యాఖ్యల పట్ల దేశవ్యాప్తంగా తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఇందులో భాగంగా శుక్రవారం వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని నాగారం లో మాల మహానాడు ఆధ్వర్యంలో పొనకంటి యాకయ్య, పొనకంటి బుచ్చిరాములు మాల మహానాడు మండల కో కన్వీనర్ పొనకంటి స్వామి, మాల మహానాడు యూత్ మండల అధ్యక్షులు దార్ల అనిల్, మాల మహానాడు డివిజన్ ఉపాధ్యక్షులు పొనకంటి కుమారస్వామి, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను దహనం చేశారు .నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 75 ఏళ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలోనే భారత రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్ ను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దారుణమని, ఆయన తక్షణమే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి, పదవి నుంచి వైదొలగాలని వారు అన్నారు. అంబేద్కర్ అనటం ఫ్యాషనై పోయిందని, అదేదో వంద సార్లు భగవంతుడి పేరు ఉచ్ఛరించినా స్వర్గలోకంలో స్థానం దొరుకుతుంది." అంటూ అమిత్ షా విపక్షాలపై విరుచుకుపడుతూ, తన మనువాద ధోరణిని బయటపెట్టుకోవడం విడ్డూరమన్నారు. ప్రధాన మంత్రి మోడీ చర్య తీసుకోక పోవడం దారుణమని వారు అన్నారు . అంబేద్కర్ పేరు ఉచ్ఛరించటమే నేరమన్నట్టుగా అపహాసం ప్రదర్శించి, బిజెపి నేత వక్ర బుద్ధిని చూపించుకున్నారని వారు అన్నారు. కార్యక్రమంలో పొనకంటి శంకరమ్మ ,వెంకట్ నర్స్, పొనకంటి వెంకటయ్య, అనుమాల మల్లయ్య, పొనకంటి వెంకటయ్య, పొనకంటి అంజయ్య, దాసరి లక్ష్మినారాయణ, పొనకంటి లక్ష్మయ్య, అనుమాల సత్యం, చీపురి వెంకన్న, పొనకంటి రమేష్, పొనకంటి శ్రీను, దాసరి రమేష్, అనుమాల మదు, చీపురి లక్ష్మినారాయణ, దాసరి యాకయ్య, పోనకంటి మదు, పొనకంటి సాంబయ్య, సింగుడాల రాజు, హర్షిత్, అరవింద్, మనోజ్, ఉంద్రాతి నాగయ్య, పిట్టల భిక్షం, ఉంద్రాతి మల్లేష్, నేరెల్లి రాములు, పొనకంటి రాంబాయి, పోనకంటి స్వరూప, పొనకంటి సాంబలక్ష్మి, చీపిరి ప్రమీల, పొనకంటి రమ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌యార్డు గదులు పరిశీలన

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** శిధిలావస్థలో ఉన్న మహబూబాబాద్ మార్కెట్‌యార్డు కార్యాలయం గదులను శుక్రవారం చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, వైస్ చైర్మన్ మదన్‌గోపాల్ పరిశీలించారు. సుమారు 50సంత్సరాల క్రితం నిర్మించిన మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం శిధిలావర్థకు చేరుకోవడంతో కనీస అవసరాలకు పనిచేస్తుందో లేదో అని వాటిని గుర్తించేందుకు చైర్మన్, వైస్ చైర్మన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఐదు దశాబ్దాల క్రితం నిరమించిన మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కార్యలయం పూర్తిగా శిధిలావస్థకు చేరుకుని పైనుండి స్లాబ్ డి పడుతూ ఉండంతో పాటు కార్యాయలం పూర్తిగా శిధిలావస్థకు చేరుకుందని వారు గుర్తించారు. పరిస్థితిని అదికారులకు వివరించారు. దీంతోపాటు రైతులకోసం ఏర్పాటుచేసిన రైతు విశ్రాంతి భవనం, దడువాయిల కార్యాలయం సైతం వారు పరిశీలించారు. చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, వైస్‌చైర్మన్ మదన్‌గోపాల్ లోయ తెలిపారు. త్వరలోనే మార్కెటింగ్ శాఖ, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్, మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్ ఉన్నారు.



## పోలీసుల ఇంటింటి తనిఖీలు

**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** మండల కేంద్రంలోని ఐటిడిఏ క్రాస్ రోడ్డు పరిసర ప్రాంతాలలో శుక్రవారం ఏటూరునాగారం ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పి శబరీష్ ఆదేశాల మేరకు ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు పోలీస్ సిబ్బంది ఉదయం తెల్లవారుజామున ముమ్మరంగా ఇంటింటి తనిఖీలు నిర్వహించారు. ఇంటి యజమానులు, అద్దెకు ఉంటున్న వారి వివరాలు ధృవపత్రాలు క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానితుల్ని అదుపులోకి తీసుకొని విచారించి వదిలేశారు. వాహనాల యొక్క ధృవీకరణ పత్రాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ కొత్త వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని, తెలియని వారికి ఇండ్లు అద్దెకు ఇవ్వద్దన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తే పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సిఆర్‌పిఎఫ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాల్టీగా స్టేషన్‌ఘనపూర్

### ప్రభుత్వానికి కడియం కృతజ్ఞతలు

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** జనగామ జిల్లాలోని స్టేషన్‌ఘనపూర్ గ్రామ పంచాయితీ ఇక మున్సిపాల్టీగా మారింది. శుక్రవారం అసెంబ్లీలో మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటించారు. ప్రభుత్వ ప్రకటన పట్ల స్టేషన్‌ఘనపూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి అభినందనలు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనగామ ఒకే ఒక మున్సిపాల్టీగా ఉండగా ఆ తరువాత నర్సంపేట, భూపాలపల్లి, మహబూబాబాద్, పరకాలలు మున్సిపాల్టీలుగా ఏర్పడ్డాయి. స్టేషన్‌ఘనపూర్, శివుణిపల్లి గ్రామ పంచాయతీలను కలుపుతూ మున్సిపాల్టీ చేయాలని గత కొన్ని రోజులుగా పట్టుపడుతుండగా గతంలో తాటికొండ రాజయ్య, ప్రస్తుత ఎంఎల్ఏ కఢియం శ్రీహరిలు తీవ్ర ప్రయత్నాలు చేశారు. ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి సైతం హామీ ఇచ్చారు. మున్సిపాల్టీ కోసం కడయం శ్రీహరి చేయని ప్రయత్నం లేదు. రాష్ట్రంలో పలు ప్రాంతాలను మున్సిపాల్టీలుగా మారుస్తున్నట్లు ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మూడు కొత్త మున్సిపాల్టీలు ఏర్పాడు కాగా స్టేషన్‌ఘనపూర్‌ను సైతం మున్సిపాల్టీగా ప్రకటించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్‌ఘనపూర్ అభివృద్ధికి ప్రభుత్వం అనేక విధాలుగా సహకరిస్తుందన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్‌తో పాటు అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందని, స్టేషన్‌ఘనపూర్‌ను మున్సిపాల్టీగా ప్రకటించినందున మరింతగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## టిఎన్జీఓఎస్ కార్యాలయం ప్రారంభం

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధిః** టిఎన్‌జిఓస్ యూనియన్ ములుగు జిల్లా కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శుక్రవారం ప్రారంభించారు. జిల్లా కేంద్రంలో ములుగు టిఎన్జీఓస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పోలు రాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిధిగా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ ఉద్యోగస్తులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలను అమలు పరుచుటలో ముందంజలో ఉండి జిల్లాను ప్రథమ స్థానంలో ఉండే విధంగా కృషి చేయాలని కోరారు. ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా మీ వెంటే ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం పోలు రాజు మాట్లాడుతూ కలెక్టర్ యూనియన్‌కు ఈ భవనాన్ని కేటాయించినందుకు, కలెక్టర్, స్వయంగా వచ్చి ప్రారంభించినందుకు వారికి ఉద్యోగులందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జిఓస్ యూనియన్ కార్యదర్శి మేడి చైతన్య, టిఎన్జిఓస్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ షఫీ సర్కార్, కోశాధికారి భూక్యలాల్ నాయక్, కుమారస్వామి, వైస్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రటరీ శ్రీధర్, రాంగోపాల్, సునీత, శ్రీవాణి, సరిత, జైసింత, ఆర్గనైజ్ సెక్రటరీ ప్రదీప్ అనిల్, ప్రశాంత్, ఉదయ్ కుమార్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, సిహెచ్ రాజు, భాస్కర్, అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.